ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
31 మార్చి
2025





# శ్రీలక్ష్మీనరసింహుని దివ్య అనుగ్రహం వల్ల భక్తులకు మేలు

## పంచాంగ శ్రవణంలో ఆస్థాన సిద్ధాంతి సత్యనారాయణ శర్మ వెల్లడి



పంచాంగ శ్రవణం చేస్తున్న యాదగిరిగుట్ట ఆలయ సిద్ధాంతి గౌరీభట్ల సత్యనారాయణ శర్మ



పంచాంగ శ్రవణంలో పాల్గొన్న యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, గుట్ట దేవస్థానం ఈవో భాస్కరరావు, అనువంశిక ధర్మకర్త నరసింహా మూర్తి తదితరులు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అనుగ్రహం భక్తులకు అధికంగా లభించడం వల్ల సుఖసంతోషాలతో ప్రజలు వర్ధిల్లుతారని పంచాంగ శ్రవణం చేసిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి శ్రీ సత్యనారాయణ శర్మ పేర్కొన్నారు. ఆదివారం శ్రీ విశ్వా వసు నామ సంవత్సర “ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ స్వామి వారి ఆలయ తూర్పు రాజగోపురం ముందు సాయంత్రం పంచాంగ శ్రవణము కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, కార్యనిర్వాహణాధికారి ఏపూరి భాస్కర్ రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయని నరసింహ మూర్తి, ప్రధాన అర్చకులు నల్లంధీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాండూరి వెంకటాచార్యులు ముఖ్య అర్చకులు కిరణా చార్యులు హాజరయ్యారు. సందర్భంగా సత్యనారాయణశర్మ తన పంచాంగ శ్రవణంలో రాశుల వారిగా ఆదాయ వివరాలను వివరించారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి 11 శాతం ఆదాయం ఐదు శాతం వ్యయం మాత్రమే ఉన్నదని పేర్కొన్నారు. అమ్మవారి ఆదాయం 11 పాళ్లు ఉండగా... వ్యయం కూడా 11 పాళ్లు ఉన్నదని పేర్కొన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు స్వామివారి వైభవం ప్రతిష్ట ఇనుమడిస్తాయనీ భక్తులు శ్రీవారి సేవలో అధిక సంఖ్యలో మొక్కులు పూజలు చెల్లించుకుంటారని పేర్కొన్నారు. దేవస్థానము అభివృద్ధి ప్రగతి పదంలోకి దూసుకెళుతోందని చెప్పారు. ముఖ్యంగా విమాన గోపురానికి బంగారు తాపడం చేసిన తర్వాత దేవస్థానం వెలుగుల... జిలుగులు మరింత అధికమయ్యాయని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో వినూత్న ఆవిష్కరణలకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. బంగారం విలువ మరింత పెరుగుతుందని అక్షరాల లక్షలు పలకనున్నదని పేర్కొన్నారు. భారత దేశంలో విలువైన మాణిక్యాలు, రత్నాలు, రేర్ మెటల్స్, మినరల్స్ దొరికే అవకాశం ఉందని చెప్పారు. భారతదేశ సంపద తిరిగి విదేశాల నుంచి వస్తుందని ఆయన ఆకాంక్షించారు.

వర్షాలు సకాలంలో కురుస్తాయని, శిలజా వర్షాలు కూడా సాధారణంగా ఏప్రిల్, మే నెలలో ఉంటాయని ఆయన వివరించారు.



సిద్ధాంతిని సన్మానిస్తున్న దేవస్థానం ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు...



ఉగాది పర్వదినం సందర్భంగా వజ్రవైఢూర్యాలు.. విశేష పుష్పాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు.



ఉగాది పర్వదినం సందర్భంగా గుట్ట ఆలయ తిరువీధులలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరువీధి సేవ



పంచాంగ శ్రవణం ప్రాధాన్యతను వివరిస్తున్న యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధానార్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు.



ఉగాది సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు

